# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- పదవులు పొంది పార్టీకి వెన్నుపోటు పొడిచిన వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలి
- కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



వెల్దండలో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

వెల్దండ, అక్టోబర్ 4 : అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. శుక్రవారం వెల్దండలోని రైతువేదికలో బతుకమ్మ సారె చీరలు, కల్యాణలక్ష్మి చెక్కులు, స్పోర్ట్స్ కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్వకుర్తిలో మరో సారి గులాబీజెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. మాటతప్పని మహానాయకుడు కేసీఆర్ మూడో సారి సీఎం కావడం ఖాయమన్నారు. కొంత మంది స్వార్థ రాజకీయం చేస్తూ తల్లి పాలు తాగి రొమ్ము గుద్దే చందంగా పదవులు అనుభవించి పార్టీకి వెన్నుపోటు పొడిచే కార్యక్రమం చేస్తున్నారని, అలాంటి వారికి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. ఎన్ని కుట్రలు చేసినా ప్రజలంతా బీఆర్‌ఎస్ వైపే ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయ, వైస్ ఎంపీపీ శాంతి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు భూపతిరెడ్డి, కో-ఆప్షన్ అలీం, సర్పంచులు వెంకటేశ్వర్‌రావు, దార్లకుమార్, పత్యా, బీరయ్య, వెంకటమ్మ, అంజినాయక్, మాజీ ఎంపీపీ జయప్రకాశ్, ఎంపీటీసీలు వెంకటయ్య, రాములు, మోతిలాల్, యూత్ మండలాధ్యక్షుడు యాదగిరి, నాయకులు వెంకటేశ్, తిర్మల్‌రావు, ఉపసర్పంచ్ నరసింహ, తాసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్రీనివాసులు, కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## మత్స్య కళాశాల విద్యార్థుల ప్రతిభ



శ్రీలక్ష్మి (19వ ర్యాంకు)

పి.శివాని (20వ ర్యాంకు)

కె.సింధువాసుఖి (196వ ర్యాంకు)

ఆర్.భార్గవి (138వ ర్యాంకు)

పెబ్బేరు, అక్టోబర్ 4 : పెబ్బేరులోని మత్స్య శాస్త్ర కళాశాల విద్యార్థులు పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులో చేరేందుకు రాసిన ఎంట్రెన్స్ పరీక్షలో ఆలిండియా ర్యాంకులు సాధించారు. ఈ మేరకు కళాశాల అసోసియేట్ డీన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐసీఏఆర్, ఏఐఈఈఏ వారు పీజీలో ప్రవేశానికి 2023-24 అకాడమిక్ సెషన్ కోసం నిర్వహించిన ఎంట్రెన్స్ టెస్ట్‌లో కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని చెప్పారు. ఆలిండియా స్థాయిలో శ్రీలక్ష్మి 19వ ర్యాంకు, పి.శివాని 20వ ర్యాంకు, ఆర్.భార్గవి 138వ ర్యాంకు, కె.సింధువాసుకి 196వ ర్యాంకు సాధించారని పేర్కొన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను పీవీ నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రవీందర్‌రెడ్డి, డీన్ రఘునందన్ అభినందించినట్లు విద్యార్థి విభాగం ఇన్‌చార్జి డాక్టర్ భానుప్రకాశ్ తెలిపారు.

# అన్ని పండుగలకు ప్రాధాన్యం

- జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- బతుకమ్మ చీరలు, క్రీడా సామగ్రి పంపిణీ

జడ్చర్ల, అక్టోబర్ 4 : రాష్ట్రంలో అన్ని పండుగలకు సీఎం కేసీఆర్ సమాన ప్రాధాన్యతనిస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని బుధవారం జడ్చర్లలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలోని మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దసరా, రంజాన్, క్రిస్మస్ పండగలకు పేదలకు ప్రభుత్వం కానుకలను అందిస్తున్నదన్నారు. పండగలను అందరూ ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు.

### క్రీడాసామగ్రి పంపిణీ..

జడ్చర్లలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో క్రీడాకారులకు క్రీడా సామగ్రిని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు. గ్రామీణ క్రీడాకారులు రాణించాలని కోరారు. జడ్చర్ల మండలం తోపాటు పట్టణానికి చెందిన 50 మందికి ఎమ్మెల్యే సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అలాగే వివిధ కారణాలతో దవాఖానలో చికిత్స పొందిన వారికి సీఎం సహాయనిధి ద్వారా చెక్కులను అందజేశారు.



జడ్చర్లలో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాల పాలవుతాం

- మార్కండేయ రిజర్వాయర్‌తో సస్యశ్యామలం
- పాదయాత్రలో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

బిజినపల్లి, అక్టోబర్ 4 : దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతులకు 24 గంటల ఉచిత కరెంటును ఇచ్చి సాగునీటితో సీఎం కేసీఆర్ సస్యశ్యామలం చేశారని.. అమలు కానీ హామీలిస్తూ మరోసారి మోసం చేసేందుకు వస్తున్న కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ కష్టాలు తప్పవని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. బుధవారం బిజినేపల్లి మండలంలోని కల్వకుంటతండా, వెలుగొండ, గౌరారం తండా, గౌరారం, మంగనూరు గ్రామాల్లో పదేండ్ల ప్రస్థానంలో భాగంగా ఎమ్మెల్యే పాదయాత్ర నిర్వహించారు. ఆయా గ్రామాల్లో భూమిపూజ, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 70ఏండ్లు పాలించిన కాంగ్రెస్ చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. మోసపూరిత మాటలను నమ్మి మరోసారి మోసపోవద్దని తెలిపారు. త్వరలోనే మార్కండేయ రిజర్వాయర్ పనులు పూర్తిచేసి పంట పొలాలకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేస్తామన్నారు. వెల్గొండ, వట్టెం, బాజిపూర్ వరకు రోడ్డు కావాలని అడిగారని, వెంటనే రోడ్డు నిర్మాణం చేస్తామన్నారు. రూ.3కోట్ల 20లక్షలతో వెల్గొండ, వట్టెం వరకు బీటీ రోడ్డు వేసినట్లు తెలిపారు. వెల్గొండ, బాజీపూర్ వరకు రూ.3కోట్ల 80లక్షలతో కొత్తగా బీటీ రోడ్డు మంజూరు చేసినట్లు తెలిపారు. రైతులంతా మనసు పెట్టి ఆలోచించాలన్నారు. బీటీ రోడ్లుగా వేయడంతో భూముల ధరలకు రెక్కలు వచ్చాయన్నారు. గతంలో రైతు చనిపోతే 5 రూపాయలైనా ఇచ్చారా అని గుర్తుచేశారు. సీఎం కేసీఆర్ రైతులకు రైతుబీమాతో రూ.5లక్షలు అందించి బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్నారన్నారు. ఇప్పటికే రుణమాఫీ చేశామని, కల్యాణలక్ష్మి, కుల వృత్తులకు ప్రోత్సాహకం తదితర సంక్షేమ పథకాలతో దేశానికే ఆదర్శంగా నిలిచినట్లు తెలిపారు. రైతులు పండించిన పంటను వారి కల్లం వద్దకు వెళ్లి కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడించారు. తమ ట్రస్ట్ ద్వారా ప్రజలకు సేవా చేస్తున్నానన్నారు. తాను సంపాదించిన డబ్బులు తెచ్చి ఎంతో మంది ఆడబిడ్డలకు అంగరంగ వైభవంగా 5రోజులపాటు పెండ్లి చేసి, వారి సంసారానికి కావాల్సిన వస్తువులు ఇచ్చి అత్తారింటికి సాగనంపడం జరిగిందన్నారు. యువతకు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు అభివృద్ధిని చూసి ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్కా రఘునందన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకాని శ్రీనివాస్‌యాదవ్, ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ బాలరాజుగౌడ్, కురుమయ్య, పులేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడారంగానికి ప్రభుత్వం పెద్దపీట

- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



క్రీడా సామగ్రి అందజేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, అక్టోబర్ 4 : క్రీడా రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో క్రీడాకారులకు కేసీఆర్ క్రీడా సామగ్రి పేరుతో ఆట వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గద్వాల క్రీడలకు పుట్టినిల్లని, ఈ ప్రాంత క్రీడాకారులు వివిధ క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాణించాలని చెప్పారు. యువత వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని రాణించాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేశవ్, గ్రంథాలయ చైర్మన్ రామన్‌గౌడ్, ఎంపీపీ విజయ్‌కుమార్, కౌన్సిలర్లు నాగిరెడ్డి, నరహరిగౌడ్, శ్రీనివాసులు, నాయకులు వెంకట్రాములు, గోవిందు, సాయి శ్యాంరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు ఆనంద్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి తెలంగాణ రోల్ మోడల్

- అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం



బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అబ్రహం

మానవపాడు, అక్టోబర్ 4 : ఎన్నికల ఓట్ల కోసం కాంగ్రెస్, బీజేపీలు ప్రజలను మోసం చేసేందుకు సాధ్యం కాని హామీలిస్తున్నాయని, వారిని నమ్మితే నట్టేట ముంచడం ఖాయమని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. బుధవారం మండలంలోని కొర్విపాడులో రూ.12లక్షలతో నిర్మించిన శ్మశాన వాటిక, రైతువేదికలను ప్రారంభించారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ఆడపడుచులకు అందిస్తున్న బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు క్రీడా సామగ్రిని అందించారు. గ్రామస్తులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తొమ్మిదేండ్లలోనే 70ఏండ్ల అభివృద్ధిని సీఎం కేసీఆర్ చేసి చూపించారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులు, నాయకులు రామకృష్ణారెడ్డి, కాంతారెడ్డి, దామోదర్ రెడ్డి, రాజశేఖర్‌రావు, వెంకట్రాముడు, వెంకన్న పాల్గొన్నారు.

# వనపర్తిలో దారుణహత్య

- నడిరోడ్డుపై వ్యక్తిని కత్తులతో పొడిచిన దుండగులు
- మృతుడు వీపనగండ్ల ఎంపీవో బద్రీనాథ్‌గా గుర్తింపు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

వనపర్తి టౌన్, అక్టోబర్ 4 : వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంట వద్ద పట్టపగలు ప్రజలందరూ చూస్తుండగానే దాయాదుల చేతిలో వీపనగండ్ల ఎంపీవో బద్రీనాథ్ దారుణహత్యకు గురైన ఘటన బుధవారం చోటుచేసుకున్నది. వనపర్తి మండలం రాజపేట పెద్ద తండాకు చెందిన బద్రీనాథ్(50) వీపనగండ్లలో ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్నాడు. విధులు ముగించుకొని కలెక్టరేట్‌కు వెళ్లేందుకు జిల్లా కేంద్రానికి రాగా, దాయాదులు వెంబడించి కలెక్టరేట్ వెళ్లే మెయిన్ రోడ్డు మర్రికుంట సమీపంలో దారుణంగా కత్తులతో పొడిచి బైక్‌లపై పరారయ్యారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని జిల్లా ఏరియా దవాఖానకు తరలించారు. అన్నదమ్ముల మధ్య భూవాదం నెలకొని పరస్పరం కేసులు పెట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. భూవివాదమే హత్యకు కారణమై ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. బద్రీనాథ్ భార్య ఫిర్యాదు మేరకు సర్దార్, కోటియా, పరమేశ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగన్న తెలిపారు.



బద్రీనాథ్ (ఫైల్)